హైడ్రా, మూసీ ప్రక్షాళనకు సంబంధం లేదు

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: హైడ్రా, మూసీ పరీవాహక ప్రక్షాళనకు సంబంధం లేదని, ఈ విషయంలో భారాస నాయకులు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ హైదరాబాద్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో బలవంతంగా ఎవరినీ తరలించడంలేదని చెప్పారు. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రెండు పడక గదుల ఇళ్లు, వారి పిల్లలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ నగరం తెలంగాణకు గుండెకాయ లాంటిదని, రాష్ట్రం ఏర్పాటయ్యాక దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటున్నామన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో భాగ్యనగర ప్రజల దాహార్తి తీరుస్తున్నామని, పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క టీఎంసీ నీరైనా నగర ప్రజలకు అందించిందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో కేవలం ఆక్రమణకు గురైన, అనుమతి లేని నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చివేస్తోందన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా, మంచి నీరు పారే విధంగా చేయాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం మాదిరి జలాశయ నిర్మాణాల్లో భూ నిర్వాసితులపై లాఠీఛార్జీలు, దాడులు చేయడం లేదన్నారు. సంప్రదింపులు, చర్చల

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ద్వారానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారాస నాయకులు వాటిని వక్రీకరించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తా ఇమామ్, సీనియర్ నాయకులు యాదగిరి, కలీమోద్దీన్, గయాజుద్దీన్, దరిపల్లి చంద్రం, ఆనంద్, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో ప్రత్యేకం

● జిల్లా మహిళా సమాఖ్య ఉత్పత్తులతో 5 స్టాళ్ల ఏర్పాటు

న్యూస్‌టుడే, సిద్దిపేట, హుస్నాబాద్ గ్రామీణం: స్వయం సహాయక బృందాల మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధితో పాటు ఇతర పథకాల నుంచి రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి పని కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన 'సారస్ ఫెయిర్-2024' పేరిట హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో వచ్చే నెల 7 వరకు కొనసాగుతుంది. వివిధ రాష్ట్రాల నుంచి 250 స్టాల్స్ అక్కడ ఏర్పాటయ్యాయి. సిద్దిపేట జిల్లావి 5 స్టాళ్లు ఉన్నాయి. జిల్లాలోని ఒక్కో మండల సమాఖ్య నుంచి ఇద్దరు చొప్పున మహిళలు ఆదివారం సందర్శించారు. పోతారం(ఎస్) మహిళల స్టాల్ నిర్వాహకులకు సంచుల కోసం 2 క్వింటాళ్ల ఆర్డర్ వచ్చిందని డీపీఎం కరుణాకర్ తెలిపారు.

చుట్టుపక్కల జిల్లాలో విక్రయాలు

పోతారం(ఎస్) అతివల సంచుల స్టాల్

హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)కు చెందిన బోయిని కనకతార, కొయ్యడ బ్లెస్సీ కలిసి వస్త్రాల సంచులు, పేపర్ ప్లేట్ల ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌ను నాలుగేళ్ల క్రితం వారు ప్రారంభించారు. మూడు మార్గాల్లో రూ.కోటి రుణం తీసుకున్నారు. సంచులు, ప్లేట్లను ఉమ్మడి కరీంనగర్, వరంగల్, సిద్దిపేట జిల్లాల్లో విక్రయిస్తున్నారు. ఆర్డర్‌పై దుకాణాలు, షాపింగ్‌మాల్స్ పేర్లను ముద్రించి ఇస్తున్నారు. వీరు పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు యూనిట్ నిర్వహిస్తున్నారు.

రుచికరమైన పచ్చళ్లు

ఇర్కోడ్ పచ్చళ్లను పరిశీలిస్తూ..

సిద్దిపేట గ్రామీణ మండలం ఇర్కోడ్ మహిళా సమాఖ్యకు చెందిన లత, చందన పచ్చళ్లు, ఇతర ఆహారపదార్థాలను తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం రూ.2 లక్షల పెట్టుబడితో ప్రారంభించారు. మటన్, చికెన్, టమాట, మామిడి, నిమ్మకాయ, ఉసిరి, చింతకాయ పచ్చళ్లు చేస్తున్నారు. గారెలు, మురుకులు, చేగోడీలు, సకినాలు, మడుగులు, పల్లీలు, నువ్వుల లడ్డూలు చేస్తున్నారు. వీటిని 'సిద్ధి' బ్రాండ్‌తో మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. పచ్చళ్లకు బాగా డిమాండ్ ఉంది. ఏటా రూ.10 లక్షల టర్నోవర్ ఉంటోంది. గచ్చిబౌలిలోని క్యూమార్ట్‌లోనూ ప్రారంభించారు.

మిట్టపల్లి పాడుల బ్రాండ్

మిట్టపల్లి వారి మిర్చి, పసుపు పాడుల స్టాల్

మిట్టపల్లికి చెందిన దుర్గాభవాని మండల సమాఖ్య ఆధ్వర్యంలో 10 మంది మహిళలు మూడేళ్ల క్రితం మిర్చి, పసుపు పొడుల తయారీ యూనిట్ నెలకొల్పారు. ఎండు మిరపకాలు, పసుపుకొమ్ములు కొనుక్కొచ్చి యంత్రాల ద్వారా పొడులు చేస్తారు. వీరు సొంతంగానే యంత్రాన్ని సమకూర్చుకోవడం విశేషం. ప్యాకింగ్ చేసి అమ్ముతారు. ఇప్పటివరకు 20 క్వింటాళ్ల పొడులు విక్రయించామని పద్మ తెలిపారు.

సర్కారు బడులకు ఆధునిక హంగులు

న్యూస్‌టుడే, సిద్దిపేట, హుస్నాబాద్ గ్రామీణ

● ప్రత్యేక చొరవ చూపిన కలెక్టర్

సర్కారు బడులను ఆధునికత దిశగా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్ మనుచౌదరి ప్రత్యేక చొరవతో రూపురేఖలను దశలవారీగా మార్చేందుకు సంకల్పించారు. తొలివిడతగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆరు పాఠశాలలను ఎంపిక చేశారు. ఫలితాల ఆధారంగా మరిన్ని వాటిల్లో అమలు చేయనున్నారు. జాతీయస్థాయిలో మెరిసిన సిద్దిపేట ఇందిరానగర్ జడ్పీ ఉన్నత పాఠశాల స్ఫూర్తితో అడుగులు వేశారు. అత్యాధునిక సదుపాయాల కల్పన సహా ఐదేళ్ల నిర్వహణకు ఒక్కో బడికి రూ.70 లక్షలు కేటాయించారు. దీంతో పాటు సీఎస్ఆర్ నిధులను వెచ్చించనున్నారు. ఈ మేరకు ఏజెన్సీలు, సీఎస్ఆర్ బృంద ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. దసరాలోపు పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. కలెక్టర్ తన సొంత నిధులతో హుస్నాబాద్ బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలను ఆధునికీకరించనున్నారు. ఈ మేరకు డబ్బులు కూడా విడుదల చేశారు. విద్యాశాఖ నేతృత్వంలో పనుల పర్యవేక్షణ కొనసాగనుంది.

హుస్నాబాద్‌లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల

15 అంశాలకు ప్రాధాన్యం..

ల్యాబ్‌లకు పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మూడు గదులను ఆధునికీకరించనున్నారు. తద్వారా ఆయా చోట్ల కంప్యూటర్, సాంకేతిక కోర్సులు, డిజిటల్ గ్రంథాలయం, సైన్స్ రోబోటిక్స్ కిట్స్, మొబైల్ యాప్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం, మల్టీ కలర్ పిక్షనల్ పెయింటింగ్స్-బ్యూటిఫికేషన్ వ్యవస్థను ప్రారంభిస్తారు. సాంకేతిక తెరలు, సీసీ కెమెరాల నిఘా, మైకు, క్రీడా కిట్లు, దుస్తులు, గ్రంథాలయ సదుపాయాలు కల్పిస్తారు. సౌర విద్యుత్తును అనుసంధానిస్తారు. స్టూడెంట్-టీచరు ప్రొఫైల్‌ను రూపొందిస్తారు. విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికితీసేలా ప్రోత్సహిస్తారు. చేతిరాత, నృత్యం, సంగీతం, యోగా, చిత్రలేఖనం తదితర వాటిల్లో తర్ఫీదు సహా కావాల్సిన మెటీరియల్ అందిస్తారు.

జిల్లాలో ఇలా..

ఎంపికైనవి:	హుస్నాబాద్ బాలుర, బాలికలు, కోహెడ, శనిగరం, అక్కన్నపేట, గౌరవెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు
మొత్తం విద్యార్థులు:	సుమారు 1350 మంది
వెచ్చించనున్న నిధులు:	రూ.4.20 కోట్లు

ప్రైవేటును మించి సదుపాయాలు: -మనుచౌదరి, కలెక్టర్

ప్రైవేట్ ప్రాజెక్టుగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేశాం. ఆధునికీకరణ తదుపరి ఫలితాల ఆధారంగా మరికొన్నింట్లో మార్పు తెస్తాం. ప్రైవేటును మించి సదుపాయాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. తద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. సీఎస్ఆర్, స్టార్టప్‌ల ప్రతినిధులతోనూ మాట్లాడాం. పలువురు దాతృత్వాన్ని చాటేందుకు సిద్ధంగా ఉన్నారు.

ఏ ప్రభుత్వమున్నా కలిసి పనిచేస్తాం: ఎమ్మెల్సీ

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏ ప్రభుత్వమున్నా కలిసి పనిచేస్తామని, తద్వారా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకుంటామని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి సీపీఎస్ రద్దుపై సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా పీఆర్టీయూ కృషి చేస్తుందన్నారు. సిద్దిపేటలోని ఓ వేడుక మందిరంలో ఆదివారం పీఆర్టీయూ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వంతో పోరాడి 22 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత పీఆర్టీయూకే దక్కుతుందన్నారు. 30 శాతం ఫిట్‌మెంట్ సైతం సాధించామన్నారు. దసరా సెలవుల అనంతరం డీఎస్సీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వాటితో పాటు 2008 డీఎస్సీ బాధితులకు ఉద్యోగాలు కూడా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, ఉపాధ్యక్షులుగా సిద్దుల వరప్రసాద్, సాయిరి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, ఓదెలు, రవి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా బాగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న కూర రఘోత్తంరెడ్డి

సెలక్షన్ జాబితాలో తప్పులు సవరించాలి

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: 2008 డీఎస్సీకి సంబంధించి ఎస్జీటీ సెలక్షన్ జాబితాలో తప్పులు ఉన్నాయని, వాటిని సవరించాలని 2008 ఉమ్మడి మెడక్ జిల్లా డీఎస్సీ ఎస్జీటీ మెరిట్ అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేటలో ఆదివారం వారు మాట్లాడారు. జీవో నెం.161లో పేర్కొన్న విధంగా ఒకే అభ్యర్థి రెండు ఉద్యోగాలకు ఎంపికైతే ఉన్నతస్థాయి ఉద్యోగానికి ఎంపిక చేసి రెండో ఉద్యోగాన్ని తదుపరి మెరిట్ ఉన్న అభ్యర్థికి ఇవ్వాలని నిబంధన ఉందన్నారు. ఈ జాబితాలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం పొందిన వారి పేర్లే అందులో ఉండటం వల్ల ఎస్జీటీ మెరిట్ అభ్యర్థులైన తమకు ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి జాబితాను సవరించి తమకు న్యాయం చేయాలని కోరారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

సిద్దిపేట టౌన్, చేర్యాల: సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, అసత్యప్రచారాలను పోస్టు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు కమిషనర్ అనూరాధ హెచ్చరించారు. కొమురవెల్లి మండలంలోని ఓ గ్రామంలో జరిగిన అత్యాచార ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు. కమిషనరేట్‌లో ఆదివారం ఆమె మాట్లాడారు. అత్యాచార ఘటనకు సంబంధించి కేవలం నాలుగు గంటల్లోనే నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఏసీపీ సతీశ్, సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీ సతీష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ అనూరాధ

కఠినంగా శిక్షించాలి.. అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.

దారి పైన గండం

రాజీవ్ రహదారి పక్కన దుద్దెడ శివారులో వాలిన స్తంభం

ప్రయాణికులు రాకపోకలు సాగించేటపుడు ముందు దారినే కాదు.. పైన ఆకాశంలో ఏదైనా ప్రమాదం ఉందా అని చూడాల్సి వస్తోంది. కొండపాక మండల ప్రాంతంలో ఎండిపోయిన చెట్టు, ఒరిగిన స్తంభం ప్రమాదకరంగా పరిణమించాయి. అటువైపుగా వెళ్లేవారు తల మీద పడతాయేమోనని భయపడుతున్నారు. చెట్టు తొలగించాలని, విద్యుత్తు స్తంభాన్ని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొండపాక గ్రామీణం

కొండపాక మండల కేంద్రం సమీకృత కార్యాలయం సమీపంలో గాలికి కిందపడిపోయేలా ఎండిన చెట్టు

ప్రజాధనం వృథా

గజ్వేల్ పట్టణంలోని ఎంపీడీవో పాత కార్యాలయం వద్ద జనరేటర్‌ను ఆరుబయట పారవేశారు. ప్రజాధనంతో తెచ్చిన జనరేటర్ ప్రస్తుతం తుప్పు పడుతోంది. అంతర్జాల సేవలు, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ప్రభుత్వం గతంలో జనరేటర్‌ను బిగించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని పాత ఎంపీడీవో ఆఫీసులో కొన్ని రోజులపాటు తాత్కాలికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరేటర్‌ను అక్కడికి తరలించి అలా వృథాగా పడేశారు. – న్యూస్‌టుడే, గజ్వేల్

తారును ధ్వంసం చేసే మొద్దును!

నేను భారీ వేప చెట్టు మొద్దును. హుస్నాబాద్ మండలంలోని ఓ గ్రామంలో కోత యంత్రం వారు చెట్టు కొట్టేసి ఇలా తరలిస్తున్నారు. భారీ మొద్దును కావడంతో ట్రాక్టర్‌లో వేసేందుకు కూలీలకు వీలు కాలేదు. క్రేన్ అందుబాటులో లేదు. తాడుతో నన్ను ట్రాక్టర్‌కు కట్టి 4 కి.మీ. దూరం లాక్కెళ్లారు. రాకపోకలకు అనువుగా ఉన్న తారు రోడ్డు నా వల్ల ధ్వంసం అయిందని బాధగా ఉంది.
– న్యూస్‌టుడే, హుస్నాబాద్ గ్రామీణం

దుమ్ముదుమారం

జాతీయ రహదారి పనులు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. దుమ్ముతో రాకపోకలకు సాగించే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సిద్దిపేట నుంచి మిట్టపల్లి శివారులో కంకర దుమ్ము విపరీతంగా లేస్తోంది. పాలమాకుల, రాజగోపాలపేట, ముండ్రాయి తదితర ప్రాంతాల్లో దుమ్ము విపరీతంగా ఇబ్బంది పెడుతోంది.
– న్యూస్‌టుడే, నంగునూరు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సిద్దిపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల్లో భాగంగా సిద్దిపేట గ్రామీణ మండలం ఇర్కోడు విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

B.Ed. Ed-CET without Ed-CET Seats are Available
9866969622, 9912327209

డాక్యుమెంట్ పోయినది
గద్దెపల్లి రజిత W/o రమేశ్ గ్రా॥ తీగుల్ నర్సాపూర్, మం॥ జగదేవ్‌పూర్, జిల్లా సిద్దిపేట. అను నేను తీగుల్ నర్సాపూర్ నుండి జగదేవ్‌పూర్ పోయే దారిలో నాయొక్క Doc. No. 6183/2021 గలది పోయినది ఎవరికైనా దొరికిన-చో క్రింది నెంబర్‌లో తెలుపగలరని మనవి. Cell: 9000777494

ఆలయాల్లో అమలవుతున్న ఉత్తర్వులు సవరించండి

చేర్యాల: రాష్ట్రంలోని దేవాలయాల్లో అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు 261, 888లను సవరించాలని 6ఏ మేజర్ ఆలయాల ఉద్యోగుల సంఘం ఐకాస అధ్యక్షుడు గజ్వేల్ రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి అతిథిగృహంలో ఆదివారం జరిగిన ఐకాస ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల పింఛన్ నిధిని జమ చేయాలని కోరారు. సమావేశంలో యాదగిరిగుట్ట ఆలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మంద స్వామి, వేములవాడ ఆలయ సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీరాములు, కొమురవెల్లి ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, కొమురవెల్లి ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడిగన్నగారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతర నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశం

చేర్యాల, న్యూస్‌టుడే: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక క్యూ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. డిసెంబరులో స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అప్పటికి పూర్తి చేయాలని దేవాదాయశాఖ ఈఈ దుర్గాప్రసాద్ చెప్పారు. పనులను ఆదివారం ఆయన ఆలయ ఈవో బాలాజీతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఏఈ ఉన్నారు.

సమస్యల శౌచాలయాలు

కోహెడ గ్రామీణం, న్యూస్‌టుడే: కోహెడ మండలంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహం సమస్యలకు నిలయంగా మారింది. విద్యార్థులతో పాటు సిబ్బందికి మౌలిక వసతుల లేమి వెంటాడుతోంది. గత వారం మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి వసతి గృహ సమస్యలు తెలుసుకున్నారు. అవస్థలు తీరుతాయని భావిస్తున్నారు. వసతిగృహం వెనకాల నిర్మించిన శౌచాలయాలు నిరుపయోగంలో ఉన్నాయి. నీటి కొరత ఉంది. ఉపయోగించటం లేదు. విద్యార్థులు పక్కనే ఉన్న గుట్టల వద్దకు కాలకృత్యాలకు వెళుతున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ఆవరణలోకి నీరు వచ్చి చేరుతుంది. నీటి సమస్యతో స్నానాలకు ఇబ్బంది ఎదురవుతోంది.

సామగ్రి దొంగల పాలు

జగదేవపూర్: ప్రయాణికుల సౌకర్యానికి రూ.10 లక్షల వ్యయంతో జగదేవపూర్ బస్టాండులో రెండేళ్ల క్రితం శౌచాలయాలు నిర్మించారు. అవి వినియోగంలోకి రాకుండానే నిరుపయోగంగా ఉన్నాయి. గుత్తేదారు నీటిని సరఫరా చేసి, విద్యుత్తు కనెక్షన్ ఇస్తే ప్రయాణికులకు ఉపయోగపడేవి. రాత్రి వేళ ఆగంతుకులు వచ్చి తలుపులు, విద్యుత్ సామగ్రిని ఎత్తుకెళ్లారు. గుత్తేదారుకు పూర్తి బిల్లులు రానందున అధికారులకు ఆయన బస్టాండును అప్పగించలేదు. జగదేవపూర్ బస్టాండులో నిర్మాణం పూర్తయిన శౌచాలయాలు వినియోగంలోకి రాని విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సహాయ మేనేజర్ బాబునాయక్ తెలిపారు.



శనిగరం వసతి గృహంలో నిరుపయోగంగా..

జగదేవపూర్: బస్టాండ్‌లో మూత్రశాలలు

సిద్దిపేట: ఎర్ర చెరువు వద్ద వృథాగా..

ఐఎంఏ అధ్యక్షుడిగా చందర్

సిద్దిపేట: ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) సిద్దిపేటశాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా. బి.చందర్, ఉపాధ్యక్షుడిగా ఎ.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా వి.గణేశ్, తదితరులు ఎన్నికయ్యారు.

ప్రాణాలు నిలపడమే లక్ష్యం

● 72 సార్లు రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

స్యూస్‌టుడే, గజ్వేల్ గ్రామీణ:

* గత నెలలో గుండె శస్త్రచికిత్స సమయంలో అంతర్గత రక్తస్రావం అవుతున్న ఆదిలాబాద్‌కు చెందిన విలాస స్వామికి రక్తం అవసరం ఉందని మిత్రుల ద్వారా తెలిసినాతో పాటు ఇతరులతోనూ 11 యూనిట్ల రక్తాన్ని ఇప్పించి, సరైన సమయంలో ఆదుకోవడం మరవు రానిది: - వరాల ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాయుడు.

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు వరాల ప్రశాంత్‌కుమార్ బాధితుల కోసం స్పందిస్తూ తాజాగా ఇప్పటివరకు 72 సార్లు రక్తదానం చేసి గ్రామస్థులు, ఉపాధ్యాయుల అభినందనలు అందుకున్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన ఆయనకు భార్య సృజన, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రక్తదానం చేస్తున్న వరాల ప్రశాంత్ కుమార్

అవయవదానం పైనా..

ప్రమాదాల్లో గాయాలపాలై అత్యవసర చికిత్సలో రక్తం అవసరమవుతుంది. అనారోగ్యానికి గురైనవారు, గుండె, మూత్రపిండాల శస్త్రచికిత్సల సమయాల్లో తప్పనిసరిగా రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. బతికినప్పుడు రక్తదానం చేద్దాం.. మరణించాక అవయవ దానం చేసి మరొకరికి జీవితంలో వెలుగులు నింపుదాం అంటూ యువతకు ఈ ఉపాధ్యాయుడు స్ఫూర్తిని కలిగిస్తున్నారు. సరైన సమయంలో రక్తం లభించక ప్రాణాలు వదులుతున్న వారిని చూసి చలించి సామాజిక బాధ్యతగా ఆయన దానం చేస్తున్నారు. యువకులకు రక్తదానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకూ పెద్ద వయసు వచ్చాక రక్తదానం చేయాల్సిన ఆవశ్యకతపై సామాజిక స్పృహతో బోధిస్తున్నారు. రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని.. ప్రతి మూడు నెలలకోసారి ఇవ్వొచ్చని ప్రశాంత్‌కుమార్ సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి సామాజిక బాధ్యతగా స్వీకరించి అవసరమైన వారికి ఇవ్వాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9000014771
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008001735

ట్రాన్స్‌జెండర్ల ఉపాధికి భరోసా

జిల్లాల వారీగా ట్రాన్స్‌జెండర్లు
సంగారెడ్డి 46
మెదక్ 09
సిద్దిపేట 07
వికారాబాద్ 138

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న ఊర్లో ఐదు కి.మీ. లోపు పని కల్పిస్తోంది. పేదలకు ఈ పథకం వరంగా మారింది.
గ్రామీణ ప్రాంతాల్లో వయోజనులలో ప్రతి కుటుంబానికి ఏడాది పాటు వంద రోజుల పని కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధి పనుల్లో ట్రాన్స్‌జెండర్లకు సైతం చోటు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. సమాజంలో వారిని చిన్నచూపు చూడకుండా సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. వారు కోరుకున్న చోట్ల జాబ్ కార్డు వెంటనే ఇవ్వాలని ఆదేశాలివ్వడం గమనార్హం. ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఈ దిశగా కసరత్తు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వారిని చేర్పించేందుకు శ్రీకారం చుట్టారు.

పని చేస్తున్న కూలీలు

దరఖాస్తు ఇలా..

ఉపాధి హామీ పథకంలో చేరేందుకు ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల కోసం దరఖాస్తు ఫారంలో ప్రత్యేక కాలమ్‌ను రూపొందించారు. మండల స్థాయిలో ప్రోగ్రాం అధికారి (పీవో) లాగిన్‌లో జాబ్ కార్డు నమోదుకు అవకాశం కల్పించారు. పని కోరే వారి కుటుంబ సభ్యులందరికీ పని కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. జాబ్ కార్డులో చేర్పులు, మార్పులకు సైతం అవకాశం కల్పించారు.

వివక్ష చూపొద్దని..

పథకంలో చేరిన వారికి పని లేదని చెప్పి పక్కన పెడితే చట్టాన్ని ఉల్లంఘించినట్లేనని ఆదేశాల్లో స్పష్టంచేశారు. వారికి కచ్చితంగా పని చూపించాల్సిందే. అందరు కూలీలతో సమానంగా చూడాల్సిందే. పని ప్రదేశంలోనూ వివక్ష చూపొద్దు. తోటివారికి సైతం ఈ మేరకు అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి జిల్లా, మండల స్థాయిలో ఓ నోడల్ అధికారిని సైతం నియమించాలని నిర్ణయించారు. పనుల కల్పనలో భాగంగా ఎదురయ్యే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు.

ఆదేశాలతో చర్యలు:

జ్యోతి, సంగారెడ్డి డీఆర్డీవో

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో ట్రాన్స్‌జెండర్లకు పనుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. సంగారెడ్డి జిల్లాలో ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. మిగిలిన వారు పథకంలో చేరేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నాం.

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్, సిద్దిపేట, నర్సాపూర్, గజ్వేల్

పర్యావరణహితం.. యువ అభిమతం

పర్యావరణ హితమే లక్ష్యంగా డిగ్రీ విద్యార్థులు అడుగులేస్తున్నారు. కళాశాలల్లో ఏకో క్లబ్‌లు ఏర్పాటుచేసుకొని ఆ దిశగా ముందుకు సాగుతున్నారు.
అధ్యాపకుల సహకారంతో క్లబ్‌ల ఆధ్వర్యంలో కళాశాలతో పాటు సమీప గ్రామాల్లోనూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మన్ననలు అందుకుంటున్నారు.

మొక్కలు నాటి..

మెదక్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.. ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏకో క్లబ్ ఏర్పాటైంది. వృక్షశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళి కన్వీనర్‌గా, అధ్యాపకులు రాజు, విశ్వనాథం సభ్యులుగా కొనసాగుతున్నారు. మొత్తం 150 మంది సభ్యులుగా ఉన్నారు. ఏటా కళాశాలలో పలు మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. ఇటీవల క్యానోఫీ అనే ప్రత్యేక రకానికి చెందిన 30 మొక్కలు నాటారు. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంచేలా కృషి చేస్తున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వృక్షా బంధన్ చేపట్టారు. పట్టణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పరిశ్రమలకు విక్రయిస్తున్నారు. తాజాగా నీటి వసతి లేని చోట మొక్కల పెంపకానికి వీలుగా ఎకరాకు సరిపడా 200 విత్తన బంతులు తయారు చేశారు. పాతూర్ శివారులోని అడవిలో వెదజల్లారు.

మెదక్‌లో విత్తన బంతులతో విద్యార్థులు

స్కానింగ్‌తో చరిత్ర తెలిసేలా..

విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ కల్పనతో సిద్దిపేటలోని స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందంజలో ఉంటోంది. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏకో క్లబ్ కీలకపాత్ర పోషిస్తోంది. కళాశాలలో 1500కి పైగా మొక్కలు, చెట్లు పెంచుతున్నారు. కూరగాయలు, ఔషధ, తులసీ, రోజాపూల ఉద్యానాలు నిర్వహిస్తున్నారు. కన్వీనర్‌గా వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. రాణి కొమ్మిడి, సభ్యులుగా ఐదుగురు అధ్యాపకులు వ్యవహరిస్తున్నారు. ఏటా ప్రథమ సంవత్సర విద్యార్థులకు సభ్యత్వం కల్పిస్తున్నారు. ఇలా 60 మంది భాగస్వాములవుతున్నారు. 15 రోజులకోసారి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 500 మొక్కలకు క్యూఆర్ కోడ్‌లను బిగించారు. స్మార్ట్ చరవాణి నుంచి స్కాన్ చేస్తే.. వివరాలన్నీ తెలిసిపోతాయి. దీన్ని ఏళ్లుగా సాగిస్తున్నారు.

త్వరలో ఏర్పాటు..

వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ కమిటీని త్వరలో ఏర్పాటుచేయనున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పీవీ గీతా లక్ష్మి పట్నాయక్ ఆధ్వర్యంలో ఈ దిశగా కృషి జరుగుతోంది. అక్టోబరు 1న విద్యార్థులు, అధ్యాపకులతో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పలు కార్యక్రమాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించారు.

న్యూస్‌టుడే, మెదక్ టౌన్, సిద్దిపేట, వికారాబాద్ కలెక్టరేట్

చదువుతూనే ఉద్యోగం..

స్వశక్తితో యువతుల రాణింపు

యోగానే లోకమైంది..

- ఎల్.సింధూరి

ప్రస్తుత తరుణంలో అత్యధిక శాతం యువత సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను విస్మరిస్తున్నారు. కుటుంబ స్థితిని లెక్కచేయక అడ్డగోలుగా ఖర్చు చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఇందుకు భిన్నంగా మరికొందరు కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తూ.. సొంతకాళ్లపై నిలబడుతున్నారు. చదువు సాగిస్తూనే ఉద్యోగం చేస్తూ లక్ష్యాన్ని చేరేందుకు శ్రమిస్తున్నారు. ఈ కోవకు చెందిన ఇద్దరు యువతులు డిగ్రీ దశలోనే యోగా శిక్షకులుగా మారి పది మందికి ఆదర్శంగా నిలుస్తుండటం విశేషం. ప్రతిభను నిరూపించుకునేందుకు ఎక్కడ పోటీలు నిర్వహించినా పాల్గొంటున్నారు. ప్రస్తుతం నిజామాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ ప్రత్యేకతను చాటేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా వారిని 'న్యూస్‌టుడే' పలకరించింది. ఆయా విశేషాలు ఇలా..

మా సొంతూరు కొండపాక మండలం మర్పడ్గ. సిద్దిపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలో బీకామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. అక్కడ చదువును కొనసాగిస్తూనే ఏడాదిగా ఓ ప్రైవేటు పాఠశాలలో యోగా శిక్షకురాలిగా ఉద్యోగం చేస్తున్నా. ఒక ప్పుడు యోగా అంటే కనీస అవగాహన లేదు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదివే క్రమంలో పీఈటీ సతీశ్ యోగా వైపు మళ్లించారు. అప్పటి నుంచి రాష్ట్ర స్థాయిలో పదిసార్లు, జాతీయస్థాయిలో నాలుగు సార్లు పోటీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం నిజామాబాద్‌లో జరుగుతున్న సంప్రదాయ పోటీల్లో పాల్గొంటున్నా. ప్రస్తుతం యోగానే లోకమైంది. పోటీలు ఉంటే నిత్యం, మిగిలిన సందర్భాల్లో పాఠశాలలో పిల్లలకు బోధిస్తూ సాధన చేస్తున్నా. పోలీసు కొలువు సాధనే లక్ష్యం.

నాన్న మరణం కదిలించింది..:

సిద్దిపేట మహిళా డిగ్రీ కళాశాలలో బీజడ్‌సీ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. వ్యాస మహర్షి యోగా సెంటర్‌లో శిక్షకురాలిగా చేస్తున్నా. ఆసక్తి ఉన్న వారికి ప్రత్యేకంగా బోధిస్తున్నా. గతంలో ప్రైవేటు పాఠశాలలో బోధించా. ఆరో తరగతి నుంచి యోగాపై ఆసక్తి ఏర్పడింది. రాష్ట్రస్థాయిలో పది, జాతీయస్థాయిలో ఎనిమిది సార్లు పాల్గొన్నా. గతంలో సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వ్యాస మహర్షి యోగా సొసైటీ సహకారంతో నిర్వహించిన యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సు పూర్తి చేసి.. అర్హత సాధించా. పిల్లలకు చెబుతూ సాధన చేస్తున్నా. జాతీయస్థాయిలో పతకం సాధించడమే లక్ష్యం. ఏడాది కిందట నాన్న మల్లేశం అనారోగ్యంతో చనిపోయారు. దీంతో శిక్షకురాలిగా మారాల్సి వచ్చింది. సొంతకాళ్లపై నిలబడితే ఆ ఆనందం వేరు. కుటుంబానికి బాసటగా మారా. **ఎ.మనీషా**

న్యూస్‌టుడే, సిద్దిపేట

నేటి నుంచి ఓటరు నమోదు ప్రక్రియ

పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి నమరం

ఈనాడు, కరీంనగర్, న్యూస్‌టుడే, మెదక్: మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు ప్రక్రియ సోమవారం షురూ కానుంది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 జిల్లాలున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఇప్పటికే కలెక్టర్లు నమోదుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశముంది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్కూల్ అసిస్టెంట్, జేఎల్‌లు(జూనియర్ లెక్చరర్లు), డీఎల్‌లు(డిగ్రీ లెక్చరర్లు), యూడైస్‌లో నమోదైన ప్రైవేటు పాఠశాలల్లోని టీచర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయవచ్చు.

డిసెంబరు 30న తుది జాబితా: ప్రస్తుతం ఈ స్థానం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కె.రఘోత్తమ్‌రెడ్డి కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 29తో వీరి పదవీ కాలం ముగియనుంది. ఈ ఏడాది నవంబరు తొలి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగనుంది. సవరణలు, ఆక్షేపణలకు గడువు ఇచ్చి డిసెంబరు 30న తుది ఓటరు జాబితా వెల్లడించనున్నారు.

కొత్తగా నమోదు..: ఐదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటేసిన, వేయని వారంతా తిరిగి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. 2019 మార్చిలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ మంది ఓటర్లున్నారు. ఈ సారి 15 జిల్లాల పరిధిలో పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయు ఓటును నమోదు చేసుకోవాలి. సీఈవో తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా ఫారమ్-18లో వివరాలు నమోదు చేయాలి. డిగ్రీ మార్కుల మెమోతో పాటు ఆధార్ సహా ఇతర పత్రాలు జోడించాలి. వాటిని తహసీల్దారు కార్యాలయాల్లో అందజేయాలి. 2021 నవంబరులోగా డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల స్థానానికి ఓటు నమోదు చేసుకోవచ్చు.

2019 జాబితా ప్రకారం..

విభాగం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఉపాధ్యాయ	15,892	7,322	-	23,214
పట్టభద్రులు	1,35,218	61,077	26	1,96,321

సాహిత్య కోవెల మరసం

సిద్దిపేట, న్యూస్‌టుడే: మరసం సాహిత్య కోవెల అని, ఎంతో మంది మేధావులు పుట్టుకొచ్చారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంజీరా రచయితల సంఘం(మరసం) 38వ వార్షికోత్సవాన్ని సిద్దిపేట వివంచి కళానిలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించి, వివిధ కారణాలతో మృతి చెందిన సంఘం ప్రతినిధులు, సామాజిక, సాహితీవేత్తలకు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాశరథి స్ఫూర్తితో సాహితీవేత్తలు పోరాటం సాగించారని పేర్కొన్నారు. సాహితీవేత్త, ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మంజీరా మహానదిలా మరసం ప్రవహించిందని, మళ్లీ ఉపనదిలా మారాలన్నారు. సాహిత్యానికి ప్రాతినిధ్యం వహించి మార్గదర్శనం చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మరసం తనలో పోరాట స్ఫూర్తిని నింపిందన్నారు. ఎన్నో విషయాలను సంఘం నుంచి నేర్చుకున్నానని, ధూంధాం అనే ఆలోచన కల్పించిందన్నారు. ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, ప్రొఫెసర్ కాశీం, మరసం అధ్యక్షుడు కె.రంగాచారి మాట్లాడారు. అనంతరం దేశపతి శ్రీనివాస్ రచించిన జయజయహే తెలంగాణ పాటల పుస్తకం, మరసం కవులు రచించిన జోట పాటలు సంకలనం, సిద్దెంకి యాదగిరి రచించిన మూడు గుడిసెల పల్లె పుస్తకాలను ఆవిష్కరించారు. టీవీస్టీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవిప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరం, ప్రతినిధులు సిద్దెంకి యాదగిరి, తోట ఆశోక్, పరమేశ్వర్, తిరుపతిరెడ్డి, అంజయ్య ఉన్నారు.

హాజరైన సంఘ ప్రతినిధులు, సాహితీవేత్తలు

పుస్తకాల ఆవిష్కరణలో ప్రొఫెసర్ కాశీం, సాహితీవేత్త కె.శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. చిత్రంలో ఎడమ నుంచి కుడివైపు సిధారెడ్డి, విరాహత్‌అలీ, రంగాచారి, యాదగిరి తదితరులు

క్రీస్తును స్తుతించి.. ప్రార్థనలు చేపట్టి

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: ప్రఖ్యాత మెదక్ సీఎస్ఐ చర్చి ఆదివారం కరుణామయుడి నామస్మరణతో మార్మోగింది. గురువులు శిలువను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రార్థనా మందిరంలో ప్రతిష్ఠించారు. డ్రైసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య ఆధ్వర్యంలో ఆరాధన చేపట్టారు. రిటైర్డ్ డ్రైసిబిటరీ శ్రీనివాస్‌రావు దైవసందేశాన్ని వినిపించారు. వివిధ ప్రాంతాల చెందిన భక్తులు, పర్యాటకులు ఏసయ్యను దర్శించుకుని పరవశించారు. గురువులు భక్తులను ఆశీర్వదించారు.

ప్రార్థనా మందిరంలో భక్తులు

వినూత్నం.. కేవీకే భవనం

15 ఎకరాల విస్తీర్ణం.. ఎర్రరాయితో నిర్మించిన భవన సముదాయం.. చుట్టూ పచ్చదనంతో ఆకట్టుకుంటోంది సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దిడ్గి శివారులోని కృషి విజ్ఞాన కేంద్రం. 1994లో దీన్ని నిర్మించారు. దీని ఆవరణలో వివిధ రకాల పంటల క్షేత్రాలు, పండ్ల తోటలతో పాటు ఔషధ నగరి సైతం ఉంది. ఇక పరిపాలనా భవనాన్ని పూర్తిగా ఎర్రరాయితో నిర్మించారు. అప్పట్లో సిమెంటుకు బదులుగా డంగు సున్నం ఉపయోగించడం విశేషం. సముదాయాన్ని వృత్తాకారంలో రెండు అంతస్తులలో నిర్మించారు. కేంద్రంలో ఉద్యాన, వ్యవసాయ విస్తరణ, గృహ విజ్ఞాన, పశుపోషణ తదితర విభాగాలకు చెందిన ఏడు గురు శాస్త్రవేత్తలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కో విభాగానికి ఒక్కో గదిని కేటాయించారు. అందులో వైకప్పు వృత్తాకారంలో, వాటి ద్వారాలు పిట్టగూళ్లను తలపించేలా ఉంటాయి. భోజనశాల సైతం వృత్తాకారంలో ఏర్పాటుచేశారు. ఇభవనం మధ్యలో విశాలమైన స్థలం, అతిథులు బస చేసేందుకు వసతులు ఉన్నాయి.

- న్యూస్‌టుడే, జహీరాబాద్

తెలంగాణ భవన్ ముట్టడిస్తాం: ప్రాజెక్టుల నిర్వాసితులు

మాట్లాడుతున్న నిర్వాసితులు

గజ్వేల్ గ్రామీణ: వేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడటం... దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయాల నిర్వాసితులు వ్యాఖ్యానించారు. ఇటీవల హైదరాబాద్‌లో 'హైడ్రా' చర్యల వల్ల ఆస్తులు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులతో హరీశ్‌రావు మాట్లాడిన తీరును జలాశయాల నిర్వాసితులు ఎద్దేవా చేశారు. గతంలో భారాస ప్రభుత్వం చేసిన విధ్వంసాలను తెలియజేసేందుకు కన్నెపల్లి నుంచి కొండపోచమ్మ ప్రాజెక్ట నిర్వాసితుల వరకు అందరితో కలిసి తెలంగాణ భవన్‌ను ముట్టడిస్తామని తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలో వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే రాని ఏడుపు హరీశ్‌రావుకు ఇప్పుడు ఎలా వస్తోందన్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులపై లాఠీచార్జీ చేసి, 144 సెక్షన్ పెట్టినప్పుడు.. మల్లారెడ్డి అనే నిర్వాసితుడు తన చితిని తానే పేర్చుకొని ఆత్మహత్య చేసుకున్నపుడు ఆయనకు ఎందుకు దుఃఖం రాలేదని ప్రశ్నించారు. తమ హక్కులను అడిగినప్పుడు కేసులు నమోదు చేయించిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. నిర్వాసితులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ, పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేసే హరీశ్‌రావు ఆస్తులు, ఫాంహౌస్‌లపై విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జలాశయాల భూ నిర్వాసితులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు భానుప్రకాష్‌రావు పాల్గొన్నారు.

చోరీలకు వచ్చి.. పోలీసులకు చిక్కి

ముగ్గురు అరెస్టు, పరారీలో నలుగురు

నర్సాపూర్: చోరీలకు వచ్చిన ముగ్గురు దొంగలు నర్సాపూర్ పోలీసులకు చిక్కారు. నర్సాపూర్ సీఐ జానకిరెడ్డి తెలిపిన వివరాలు.. నర్సాపూర్‌లో శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న బానోత్ రాములు, రాథోడ్ తారాసింగ్, రాథోడ్ జయరాం పోలీసులకు చిక్కారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో ఏడుగురు దొంగల ముఠాకు చెందినవారుగా తేలింది. వీరంతా సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలానికి చెందిన వారు. ఆయా కేసుల్లో నిందితులు, పాతనేరస్థులు. సమయానుసారంగా ఐదారుగురు కారులో వచ్చి రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడతారు. గతంలో మెదక్, సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఇళ్ల తాళాలు పగులగొట్టి, విలువైన బంగారం, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిన ఘటనల్నాయి. నర్సాపూర్ మండలం నత్నాయిపల్లి, చిలప్‌చెడ్ మండలం ఫైజాబాద్, చండూర్, జిన్నారం మండలం సోలక్‌పల్లి, దాదిగూడెంలో చోరీలకు పాల్పడినట్లుగా వెల్లడైంది. ఇలా పీఎస్ నర్సాపూర్-2, చిలప్‌చెడ్-2, జిన్నారం-2లో మొత్తం ఆరు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. పట్టుకున్న ముగ్గురిని అరెస్టు చేసి, వారి నుంచి 12 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నామని సీఐ జానకిరెడ్డి తెలిపారు. మరో నలుగురు విజయ్‌కుమార్, రమేశ్, రాజు, రవిలను త్వరలో పట్టుకుంటామన్నారు. ఎస్సై లింగం తదితరులున్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

వరంగల్ క్రీడావిభాగం: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఆదివారం నగర శివారులోని మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో వరంగల్, మెదక్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు 49.2 ఓవర్లలో 219 పరుగులు చేసింది. జట్టులో విజేష్ 31 పరుగులు(3 వికెట్లు), రిష్యాంత్ 31 పరుగులు(3 వికెట్లు) తీశారు. ఛేదనకు దిగిన మెదక్ జట్టు 29.4 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయ్యింది. కోమటిపల్లి మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జట్లు తలపడగా మహబూబ్‌నగర్ జట్టు గెలిచింది.

ముగిసిన అటవీశాఖ జోనల్ క్రీడోత్సవాలు

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న సిద్దిపేట-మెదక్ జోన్ జట్టు

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రెండు రోజులుగా కొనసాగుతున్న రాజన్నసర్కిల్ అటవీశాఖ రెండో జోనల్ క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. సిద్దిపేట, మెదక్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, కామారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 200 వందల మంది ఉద్యోగులు పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. మొత్తం 104 అంశాల్లో పురుషులు, మహిళలు, సీనియర్ వెటరన్స్, జూనియర్ వెటరన్స్ విభాగాల్లో ఉద్యోగులు ప్రతిభ చూపారు. 406 పాయింట్లతో సిద్దిపేట-మెదక్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. విజేతలకు సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్ జిల్లాల అటవీశాఖ అధికారులు శ్రీనివాస్, నిఖిత, బాలమణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడలను వ్యాయామోపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, సుజాత, వెంకటస్వామిగౌడ్, ఉప్పలయ్య, కనకారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజ్‌మోహన్‌గౌడ్ పర్యవేక్షించారు.

ఆసుపత్రులు, మెట్రోస్టేషన్లే లక్ష్యంగా చోరీలు

సికింద్రాబాద్: నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెట్రోస్టేషన్ల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీ చేస్తున్న దొంగను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువ చేసే 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం స్థానిక ఠాణాలో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వివరాలు వెల్లడించారు. కామారెడ్డికి చెందిన శ్రీనివాస్ కూలీ పనులు చేస్తున్నాడు. కుటుంబ పోషణకు డబ్బు చాలక నగరంలోని చర్లపల్లికి వచ్చి బైకుల చోరీ మొదలుపెట్టాడు. దొంగిలించిన వాహనాన్ని తక్కువ ధరకు విక్రయిస్తుంటాడు. రెండ్రోజులుగా గాంధీ ఆసుపత్రి ఆవరణలో బైకులు మాయమవుతుండగా, బాధితుల ఫిర్యాదుతో చిలకలగూడ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్ నేతృత్వంలోని సిబ్బంది మాటు వేసింది. సీసీ ఫుటేజీల ఆధారంగా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. నీలోఫర్, ఈఎస్ఐ, ఉస్మానియా ఆసుపత్రులు, మియాపూర్, మెట్టుగూడ, నాంపల్లి మెట్రోస్టేషన్లు, మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్కింగ్ చేసిన బైకులు దొంగిలించినట్లు అంగీకరించాడు. శ్రీనివాస్‌తో పాటు బైకులు కొనుగోలు చేసిన ఏసురత్నం, శాంతారావును అదుపులోకి తీసుకున్నారు.

చికెన్ ధరలు

ఫారంకోడి	115-00	డ్రెస్డ్	199-00
రిటైల్	137-00	స్కిన్‌లెస్	226-00

ప్రాణాలు.. గల్లంతు!

లోతట్టు వంతెనల వద్ద తరచూ ప్రమాదాలు

ఉద్ధృతంగా పారుతున్న నారింజ వాగు

- జహీరాబాద్ మండలం బూచినెల్లి వద్ద బుధవారం వంతెన మీదుగా నారింజ వాగును బైక్‌తో దాటుతూ ఒకరు గల్లంతవగా మరొకరు ముళ్ల పొదలు పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు. గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం దొరికింది.
- న్యాల్‌కల్ మండలం చాల్కి-అమీరాబాద్ మధ్యలో వాగును రాత్రివేళ బైక్‌తో దాటుతూ వరదలో కొట్టుకుపోయి యువకుడు మృతిచెందగా మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు.
- జహీరాబాద్ మండలం సత్వార్‌లోని బంధువుల ఇళ్లకు వచ్చి గ్రామంలోని లోలెవల్ వంతెనను కాలినడక దాటుతూ ఇద్దరు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందారు.

న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

ఇవీ.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్‌లోని భారీ వర్షాలు కురిసి వాగులు పొంగడంతో లోతట్టు (లోలెవల్) వంతెనల వద్ద వరద నీటిలో కొట్టుకుపోయి మృత్యువాత పడిన ప్రమాద ఘటనల్లో కొన్ని. 'భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వాగులు పొంగుతున్నాయి.. వంతెన మీదుగా వరద ఉద్ధృతంగా పారుతుండటంతో ఆయా మార్గాల్లో రాకపోకలకు నిలిచిపోతున్నాయి. ఆయా వంతెనల ఎత్తు పెంచాలన్న డిమాండ్ ఏళ్లుగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏటా

హామీలు అమలు చేయలేకే 'హైడ్రా' నాటకం: వంటేరు

గజ్వేల్ న్యూస్‌టుడే: హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఉసురు తీస్తుందని ఎఫ్‌డీసీ మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఆదివారం గజ్వేల్‌లో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు పేదల గుడిసెలను కూల్చివేస్తూ పెద్దలను కాపాడుతుందన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనని హైడ్రాను ముందుకు తీసుకొచ్చారన్నారు. కమీషన్ల కోసం హైడ్రాను అడ్డుపెట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకుల తీరుపై ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతుభరోసా ఇస్తారో లేదో తెలియదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా నిర్బంధాలను నిలిపివేసి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

సిద్దిపేట, హుస్నాబాద్: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు సోమవారం హుస్నాబాద్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సౌందర్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా ఎంపికలు చేపడతామన్నారు. పాల్గొనే విద్యార్థులు బోనాఫైడ్‌తో ఉదయం 9 గంటల్లోపు హాజరు కావాలన్నారు.

సాధన చేస్తూ.. సత్తా చాటుతూ..

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపిక

న్యూస్‌టుడే, హుస్నాబాద్ గ్రామీణం, గజ్వేల్ గ్రామీణం, సిద్దిపేట: జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నారు. నిరంతర సాధన, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఒక్కో విద్యార్థి నాలుగైదు రకాల క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శిస్తూ పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించింది. మండల స్థాయిలో జరిగిన ఈ క్రీడోత్సవాల్లో పాల్గొని పలువురు చక్కటి ప్రతిభ కనబర్చారు. తమ నైపుణ్యంతో జట్టును గెలిపించడంతో పాటు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

4,500 మంది ఎంపిక

జిల్లాలో మొత్తం 1,318 ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1.74 లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల స్థాయిలో అండర్ 14, ఇంటర్ విద్యార్థులు అండర్ 17 విభాగంలో పోటీల్లో పాల్గొన్నారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం, చదరంగం, టెన్నిస్‌తో పాటు 15 రకాల క్రీడాంశాలపై ఈనెల 27 వరకు జిల్లాలోని 26 మండలాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు జరిగాయి. ఇందులో 15 వేల మంది పాల్గొనగా.. 4,500 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఖోఖోలో తలపడుతున్న బాలికలు

సత్తా చాటుతున్న శ్రీరామ్

గౌరవెల్లికి చెందిన జంగపల్లి శ్రీరామ్ స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. పీడీ వెంకటనర్సయ్య ప్రోత్సాహంతో అండర్-17 విభాగంలో కబడ్డీ, ఖోఖో క్రీడల్లో పాల్గొని.. ఖోఖోలో జట్టును గెలిపించాడు. అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్‌లో ప్రతిభ చాటాడు. ఈ మూడు ఆటల్లో జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు.

మూడు ఆటల్లో రాజశేఖర్ ప్రతిభ

చాపగానితండాకు చెందిన గుగులోతు రాజేందర్ కట్కూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఉపాధ్యాయుడు మహేందర్ శిక్షణలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల్లో నైపుణ్యం సాధించాడు. అండర్-14 విభాగంలో కబడ్డీలో మంచి రైడర్‌గా ఎదిగాడు. తన ప్రతిభతో జట్టును విజేతగా నిలిపాడు. ఖోఖో, వాలీబాల్‌లోనూ చక్కగా రాణించాడు. మూడు ఆటల్లోనూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

కబడ్డీలో రాణిస్తున్న సింధూజ

గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన సింధూజ పట్టణంలోని కస్తూర్బా విద్యాలయంలో 9వ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆమెకున్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించారు. ఇటీవల మండల స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికైంది.

మేమున్నాం.. మీకు తోడుగా

సిద్దిపేట టౌన్	9963585053	చేర్యాల	8008574871
జగదేవపుర్	8008573209	గజ్వేల్	9490675047
హుస్నాబాద్	8008573520	(10AM TO 1 PM)	
దుబ్బాక	9030037175		

న్యూస్‌టుడే, ములుగు, నంగునూరు, చేర్యాల:

? ములుగు మండలం బస్వాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలి **– రఘురాం, బస్వాపూర్**

✔ రెండు పడకగదుల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నమాట వాస్తవమే. సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. **–వెంకట సీతారామచంద్ర శర్మ, ఎంపీడీవో, ములుగు**

? ములుగు మండలం తునికిబొల్లారం పాఠశాలలో నిర్మిస్తున్న నమూనా భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. వెంటనే పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలి. **–చంద్రశేఖర్ రెడ్డి, తునికి బొల్లారం**

✔ ప్రభుత్వం నుంచి నిధులు రాగానే పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తాం **–తేజ, ఏఈ, భవన నిర్మాణ విభాగం**

? నంగునూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి నల్లపోచమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో పాత సినిమా టాకీస్ సమీపంలో రోడ్డుపై మురుగు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. **–భూమయ్య, నంగునూరు**

✔ ఇళ్లలోని నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తాం. **– చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి**

? కొమురవెల్లి మండలం తపాసుపల్లిలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. నివాసాల మధ్య పెరిగిన పిచ్చిమొక్కల్ని తొలగించాలి. దోమల నివారణ మందులు పిచికారి చేయాలి. **– గుర్రాల రాములు, పుట్ట కనకయ్య, తపాసుపల్లి**

✔ తక్షణమే కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణకు చర్యలు చేపడతాం. **– లక్ష్మీనారాయణ, తపాసుపల్లి ప్రత్యేకాధికారి**

గుంతల దారిలో వెళ్లేదెలా?

ఇటీవల కురిసిన వర్షాలకు అక్కన్నపేట మండలం జనగామ నుంచి గుబ్బడి వెళ్లే రోడ్డు గుంతలుగా మారింది. వానపడితే చాలు వాటిలో నీరు నిలిచి చిత్తడిగా అవుతోంది. ఈ దారిలో వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట గుంతలు సరిగా కన్పించక అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్లేందుకు గ్రామానికి వ్యాన్‌లు రావడం లేదు. దీంతో ప్రైవేటు ఆటోల్లో వెళ్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అక్కన్నపేట(హుస్నాబాద్ గ్రామీణం)

ప్రారంభిస్తే.. సేవలందిస్తా!

గుండారెడ్డిపల్లిలో

కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లిలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణ పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. గ్రామంలో 300 నుంచి 500 వరకు పలు సంఘాలకు చెందిన మహిళలు ఉన్నారు. భవనం లేక ఏళ్ల తరబడిగా స్థానిక హమాలీ సంఘ భవనంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నాలుగేళ్ల కిందట రూ.10 లక్షలతో పనులు ప్రారంభించినా నిధులు చాలక మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రభుత్వం మరో రూ.8 లక్షలు మంజూరు చేయడంతో ఇటీవల పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అధికారులు భవనాన్ని ప్రారంభించి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కోహెడ గ్రామీణం**

కల్వర్టుకు మరమ్మతులు చేయరూ!

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి రహదారి అయ్యప్ప నగర్ కాలనీలో మురుగు కాలువపై నిర్మించిన కల్వర్టు ధ్వంసమైంది. దీంతో మురుగునీరు సరిగా వెళ్లకపోవడంతో రహదారిపై వెళ్లే వాహనదారులు రాత్రి పూట ఇబ్బందులు పడుతున్నారు. చూసుకోకుండా వెళ్తే గుంతలో పడిపోయే ప్రమాదముంది. ఇక్కడ కల్వర్టు నిర్మించాలని కాలనీవాసులు పలు సార్లు విన్నవించినా పట్టించుకునే వారు కరవయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గజ్వేల్ గ్రామీణ**

జిల్లా సైనిక సంక్షేమ సంఘం ఎన్నిక

సిద్దిపేట: జిల్లా సైనిక సంక్షేమ సంఘం తొలి కార్యవర్గాన్ని ఆదివారం సిద్దిపేటలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా స్కైలాబ్‌రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

'పట్టభద్రులకు అండగా ఉంటా'

సిద్దిపేట టౌన్: విద్యావంతులకు అండగా ఉంటానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేయాలనుకుంటున్న నరేందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని కోమటిచెరువు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయపు నడకకు వచ్చిన వారితో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.

రైతులు సంఘటితమైతే ఆర్థికాభివృద్ధి

చేర్యాల, న్యూస్‌టుడే: రైతులు సంఘటితంగా ఉంటే అనేక ప్రయోజనాలుంటాయని, ప్రభుత్వ సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగపురిలో రైతు జక్కుల తిరుపతి అధ్యక్షతన ఆదివారం జరిగిన రైతుసేవ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ మూడో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు సంఘంగా ఉంటే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, యంత్రపరికరాలు మధ్యవర్తులు లేకుండా కొనుగోలు చేయడంతో తక్కువ ధరకు దొరుకుతాయన్నారు. అలాగే పండిన పంటలను మార్కెట్లో అధిక ధరకు అమ్ముకునే అవకాశముందన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు అమరేశ్, కాశీనాథ్, బోగేశ్, నల్లపోచమ్మ ఆలయ పాలక మండలి ఛైర్మన్ గూడెపు మహేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

గౌతోజిగూడ ఘటన దురదృష్టకరం

గజ్వేల్, న్యూస్‌టుడే: గౌతమ బుద్ధుని సిద్ధాంతాలను అంబేద్కర్ ఆచరణలో పెట్టి జాతికి ఎనలేని సేవలు అందించాడని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరిగిన సమరసత సాహితి షష్టోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వతంత్ర భారత్ వజ్రోత్సవం జరుపుకుంటున్న వేళ మెదక్ జిల్లా గౌతోజిగూడలో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. మహాకవులు గుర్రం జాషువా, బోయి భీమన్న, తదితరుల జయంత్యుత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అరణ్య, విద్యావంతులు పాల్గొన్నారు.

అప్పల ప్రసాద్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

ప్రధానోపాధ్యాయుడికి సేవారత్న పురస్కారం

బెజ్జంకి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ విద్యా సేవారత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం కరీంనగర్‌లో జనసైన్యం పత్రిక వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలకు పురస్కారాలు అందజేశారు. విద్యాబోధనతో పాటు బడిబాట, శిరస్త్రాణం ఆవశ్యకత, ప్లాస్టిక్ నిషేధం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నందున పురస్కారానికి ఎంపిక చేశారు.

'అవమానాలను చూస్తుంటే గుండె బరువెక్కుతోంది'

సిద్దిపేట అర్బన్, న్యూస్‌టుడే: దళితులకు జరుగుతున్న అవమానాలను చూస్తుంటే గుండె బరువెక్కుతోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా తనకు వాట్సాప్ సందేశం పంపితే వెంటనే అక్కడికి చేరుకుంటానని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు తనకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారన్నారు. అంతకుముందు మున్సిపల్ ఛైర్మన్ మంజుల, మాజీ ఛైర్మన్ రాజనర్సు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్ మాట్లాడారు. అనంతరం బక్కి వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. మహంకాళి, నారాయణ, రామస్వామి, రాములు, నర్సింలు, తదితరులు ఉన్నారు.

బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న బల్దియా ఛైర్మన్ మంజుల దంపతులు, తదితరులు

యథావిధిగా సిటీ పోలీసుచట్టం

సిద్దిపేట టౌన్: పోలీసు కమిషనరేట్ పరిధిలో సోమవారం నుంచి అక్టోబరు 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీసుచట్టం యథావిధిగా అమలులో ఉంటుందని సీపీ డా.బి.అనూరాధ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనుమతి లేనిదే ధర్నా, ర్యాలీ, సమావేశాలు నిర్వహించకూడదన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

సిద్దిపేట టౌన్: హైదరాబాద్‌లో నీలకంఠ సమాజానికి మూడెకరాల స్థలం కేటాయించాలని సభ్యులు కడవేర్గు నర్సింలు, సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేటలో నీలకంఠ సమాజం కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు.

అన్నదాతల భూ సమస్య పరిష్కరించాలి: బీఎస్పీ

హుస్నాబాద్ గ్రామీణం: అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్‌తండా రైతుల భూ సమస్యను పరిష్కరించాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పచ్చి మట్ల రవీందర్‌గౌడ్ కోరారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి తండాను సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. తండాలోని చాలా మంది రైతుల భూములు ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో నమోదయ్యాయన్నారు. దీంతో వారికి బ్యాంకులు పంటరుణాలు ఇవ్వడం లేదన్నారు.

ప్రతిభ ఆధారంగా బెల్టుల ప్రదానం

సిద్దిపేట: జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఆదివారం తైక్వాండో కలర్ బెల్టు పరీక్షలు నిర్వహించారు. 50 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా బెల్టులు ప్రదానం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విశ్వనాథం, రామకృష్ణ, తదితరులున్నారు.

ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచండి

హుస్నాబాద్, న్యూస్‌టుడే: హుస్నాబాద్ పురపాలక సంఘం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా రేణుకా ఎల్లమ్మ ఆలయ పరిసరాలను ఆదివారం శుభ్రం చేశారు. పురాధ్యక్షురాలు ఆకుల రజిత, సీనియర్ సిటిజన్స్, ఆలయ సిబ్బందితో కలిసి ఆవరణలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించారు.

చెత్తను ఊడ్చుతున్న పురాధ్యక్షురాలు రజిత, ఆలయ సిబ్బంది, స్థానికులు

సిద్దిపేట టౌన్: పట్టణంలోని 16వ వార్డులో ఆదివారం పారిశుద్ధ్య పర్యవేక్షకురాలు వనిత ఆధ్వర్యంలో సిబ్బంది, కాలనీవాసులు శ్రమదానం చేశారు. ఎల్లమ్మగుడి వద్ద పిచ్చి మొక్కలను తీసివేశారు. బతుకమ్మ పండగ దృష్ట్యా ఎర్రచెరువులో గుర్రపు డెక్కను తొలగించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: పూజల

సిద్దిపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట గ్రామీణ మండలం చిన్నగుండవెల్లిలోని ఎస్సీ కాలనీలో నీటి కొరత నివారణకు ఆదివారం బోరుబావి డ్రిల్లింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాలనీ వాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బోరు, రూ.30 లక్షలతో సీసీ రహదారి నిర్మించామన్నారు. నాయకులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్‌లోని ఓ వేడుక మందిరంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.

గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

గజ్వేల్ గ్రామీణ, న్యూస్‌టుడే: గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని గజ్వేల్ సీఐ సైదా అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అత్యవసర సమయాల్లో 100కు సమాచారం అందించాలన్నారు.

కేంద్రానివి ప్రజావ్యతిరేక విధానాలు: సీపీఎం

గజ్వేల్, న్యూస్‌టుడే: సామాన్యులపై ధరల భారం మోపుతూ..కేంద్రం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందెబోయిన ఎల్లయ్య విమర్శించారు. ఆదివారం గజ్వేల్‌లో సీపీఎం పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా చమురు బ్యారెల్ ధర 70 డాలర్లకు తగ్గినా.. పన్నులు విధిస్తూ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం లేదని విమర్శించారు.

మాతోనే అభివృద్ధి సాధ్యం: భాజపా

ములుగు, న్యూస్‌టుడే: సమస్యలతో సతమతమవుతున్న పల్లెలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే భాజపాను గెలిపించాలని ఆ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం బాధ్యుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు రాములు అన్నారు. ఆదివారం ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఒక కల్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, గతంలో భారాస ప్రభుత్వాలు పల్లెల ప్రగతిని పట్టించుకోలేదన్నారు. భాజపా అభ్యర్థులు పల్లెల్లో అధికారంలోకి వస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంపూర్ణ అభివృద్ధి సాధిస్తామన్నారు. నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, అశోక్, భాస్కర్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో కలిసి నినాదాలు చేస్తున్న శ్రీనివాస్

అనారోగ్యంతో వృద్ధుడి బలవన్మరణం

రాములు

వర్గల్, న్యూస్‌టుడే: అనారోగ్యాన్ని భరించలేక వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వర్గల్ మండలం వేలూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగింది. గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాలు.. చీమల రాములు (70) వేలూరులో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మూడు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం పొలం వద్దకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. కుమారుడు నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

బెజ్జంకి, న్యూస్‌టుడే: మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారి కూడలిలో ద్విచక్ర వాహనాన్ని కారు అతివేగంగా ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. గుండారం గ్రామానికి చెందిన కొంపల్లి నర్సయ్య తన ద్విచక్రవాహనంపై వెళ్తూ క్రాసింగ్ రాజీవ్ రహదారి కూడలిలో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టింది. ప్రమాదంలో నర్సయ్య ఎడమకాలు విరిగిపోగా, తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నర్సయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు పైలట్ పర్శయ్య, ఈఎమ్‌టీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

చరవాణుల అప్పగింత

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: సిద్దిపేటలో చరవాణులు పోగొట్టుకున్న పలువురు బాధితులకు పోలీసులు సీఈఐఆర్ సాంకేతికత ద్వారా ఆచూకీ కనుగొని అప్పగించారు. పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తులు గత కొన్ని రోజుల కిందట చరవాణులు పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట టూటౌన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ సాంకేతికత ఆధారంగా స్వాధీనం చేసుకొని ఆదివారం సీఐ ఉపేందర్ బాధితులకు అప్పగించారు.

ఎక్కడి చెత్త అక్కడే!

గజ్వేల్‌లో కోర్టు ముందు ఏర్పాటు చేసిన చెత్త డబ్బాల దుస్థితి

న్యూస్‌టుడే, గజ్వేల్: ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రి పాలవుతున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధికారులకు ఏమాత్రం పట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వందమందికి పైగా కార్మికులు ఉన్నప్పటికీ ఎక్కడి చెత్త అక్కడే అన్న చందంగా మారింది. పాతబస్తీ, ప్రజ్ఞాపూర్, రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి తదితల కాలనీలలో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. చెత్త వేయడానికి రెండున్నరేళ్ల కిందట ప్రతి వార్డులో మూడు చొప్పున డబ్బాలు ఏర్పాటు చేశారు. ఒక్కోచోట ఏర్పాటుకు రూ.5 వేలకు పైగా ఖర్చు చేసినట్లు అంచనా. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కోర్టు ముందర, ప్రజ్ఞాపూర్‌లోని చెరువు, ప్రభుత్వ పాఠశాల ముందు ఏర్పాటు చేసిన డబ్బాల వద్ద దారిన వెళ్లే కుక్కలు, పందులు వాటిని లాగడంతో చెత్త రోడ్లపై పడి గాలికి ఇళ్లలోకి వెళుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై మున్సిపాలిటీ ఛైర్మన్ రాజమౌళిని వివరణ కోరగా అధికారులతో సమీక్షించి తగు చర్యలు చేపడతామన్నారు.

హరీశ్‌రావుపై అసత్య ప్రచారం సరికాదు

నంగునూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి హరీశ్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని బీఆర్ఎస్వీ మండల సమన్వయకర్త తప్పేట పరశురాములు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన నంగునూరులో మాట్లాడుతూ.. స్థాయి మరిచి మాట్లాడితే వారి స్థాయి పెరగదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామా చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్వీ సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి దేవుల పల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినవిస్తే వక్రీకరించడం తగదు

సిద్దిపేట: మంత్రి కొండా సురేఖను విమర్శించే ముందు ఆలోచించాలని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చ